# స్వీట్ వైఫ్

యం.డి.యస్దాన్

A

అడల్ట్స్ ఓన్లీ కథ!

స్నానం చేసి తల తుడుచుకుంటూ వచ్చి వంటింట్లోకి చూశాను. నా శ్రీమతి లావణ్య అప్పటికే తలారా స్నానం చేసి తలకు టవల్ చుట్టుకుని టిఫిన్ తయారుచేస్తోంది.

లేత నారింజరంగు చీర ఆమె దేహంమీద చేరి మనోహరంగా వుంది.


వంట చేయడంలో చేతులను కదిలించేటప్పుడు ఆమె చేతులకు వున్న మట్టిగాజులు ఒకదానికొకటి తగిలి అల్లరిగా సవ్వడి చేస్తున్నాయి.

మా పెళ్లై పదేళ్లు కావస్తున్నా నా ప్రియసఖి అందం రోజు రోజుకూ పెరుగుతోందే తప్ప తరగడం లేదు.

అంత రొమాంటిక్‌గా వున్న ఆమెను చూసి ఇక ఆగడం నావల్ల కాలేదు. మెల్లగా ఆమె వద్దకు చేరి వెనుక నుంచి కౌగిలించుకున్నాను.

ఆమె ఉలిక్కిపడి తల నావైపు తిప్పి ''వదలండీ! ఏమిటీ కొత్త పెళ్లికొడుకనుకుంటున్నారా మీరు?'' ముద్దుగా మందలించింది.

నున్నటి ఆమె వీపుమీద పెదాలతో సుతారంగా రాస్తూ ''మరేం చేయనూ? తరగని గనిలాంటి నీ అందం నన్ను వివశుడ్ని చేస్తుంటే?'' గుసగుసగా అన్నాను.



''ఏవండోయ్ శ్రీవారు! ఇప్పుడు మనం భార్యాభర్తలమే కాదు అమ్మానాన్నలం కూడా. మన పిల్లలు చంటోళ్లు కాదు. ఎదుగుతున్నారు. జాగ్రత్త'' అంటూ నా నుంచి తప్పించుకుంది.

''ఈమధ్య నువ్వు నా గురించి అస్సలు పట్టించుకోవడమే లేదు''.

ఆమె నావైపు చురచురా చూసి ''ఈ మాటలే వద్దనేది. ఉదయం లేచింది మొదలు ఒక్క నిముషం కూడా విశ్రాంతన్నది లేకుండా మీకూ మీ పిల్లలకూ అన్నీ సమకూర్చిపెడుతూ బండచాకిరి చేస్తుంటే నన్నే అంటారా?'' చిరుకోపంగా అంది. సన్నటి ఆమె నడుం చుట్టూ చేతులు వేసి దగ్గరకు లాక్కొని పాల శంఖం లాంటి ఆమె మెండబంపులో ముద్దుల ముద్రలు వేస్తూ-

''నేను చెప్పేది ఇంటి చాకిరి గురించి కాదు వంటి చాకిరి గురించి''

ఆమె చెవి దగ్గర గుసగుసగా అన్నాను.

''చాల్లేండి! మీకేదో నేను నెలల తరబడి పస్తు పెట్టేసినట్టు మాట్లాడుతున్నారు. వారానికొకసారయినా నిద్రలేకుండా చేస్తూనే వున్నారుగా''

''ఈ దేవిగారు ఏదో మొక్కుబడిగా నా మొర ఆలకించి సరేనంటారు కానీ దొంగల్లా భయపడుతూ అదీ చీకట్లో థ్రిల్లేముంటుంది చెప్పు?''

''ఏకాంతసేవలు చేసే రోజులు వెళ్లిపోయాయి సార్! పిల్లలూ మనతోనేగా పడుకునేది. లైట్లు ఎలా వేయమంటారు?'' సున్నితంగా నన్ను వెనక్కు తోసి ఒక చేతిని నడుం మీదుంచి మరో చేత్తో గరిటె పట్టుకుని స్టవ్ మీదున్న గిన్నెలో గరిటె తిప్పుతూ చెప్పింది లావణ్య.

''మన దాంపత్యానికి తీపిగురుతులైన మంచా

లను వేరు చేశావు. దానికి బదులు పిల్లలను వేరుగా పడుకోవడం అలవాటు చేయొచ్చుకదా?''

ఆమె నావైపు కోపంగా చూస్తూ.. ''మన దాంపత్యానికి తీపి గుర్తులు మంచాలు కాదు మన పిల్లలు. మన సుఖం కోసం ఆ పసివాళ్ళను ఒంటరిగా పడుకోబెట్టమంటారా? మీ అంత కఠినాత్మురాల్ని నేను కాలేనులెండి'' చెప్పింది.

''మీ ఆడాళ్ళకు పిల్లల మీది మమకారం మొగుడి మీదున్న ప్రేమను తగ్గించేస్తుందేమో''

''ఒక తల్లి బాధ్యతను మీరు ఆ విధంగా అర్థం చేసుకుంటే నేనేం చెప్పగలనూ?''

''నీ బాధ్యత గురించే కానీ నా బాధ గురించి మాత్రం పట్టించుకోవన్న మాట''

''మీ బాధ గురించి రాత్రి తీరిగ్గా ఆలోచించవచ్చుకానీ ఆఫీసుకు టైమవుతోంది దయచేయండి''

నేను నిరాశగా అక్కడి నుంచి వచ్చి డ్రెసప్ అయ్యాను. మూడంతా అప్‌సెట్ అయిపోయింది. నేను వచ్చేటప్పటికి పిల్లలకు టిఫిన్ తినిపిస్తోంది లావణ్య. నేను పిల్లలకు 'బై' చెప్పి బయలుదేరబోయాను.

''అదేమిటి! టిఫిన్ చేయరా?'' లావణ్య అడిగింది.

''ఇందాక కిచెన్లో తినిపించావుగా చాల్లే'' విసురుగా అన్నాను. ఇంతలో పిల్లల స్కూల్ రిక్షా రావడంతో వాళ్ళు మా ఇద్దరికీ 'టాటా' చెప్పి వెళ్లిపోయారు. తరువాత లావణ్య నా వద్దకు వచ్చి నా గడ్డం పట్టుకుని కళ్ళల్లోకి ప్రేమగా చూస్తూ ''మా మంచి శ్రీవారు కదూ? టిఫిన్ చేసి వెళ్ళండి. మీరు తినకుంటే నేను తినను మీకు తెలుసుగా'' గోముగా చెప్పింది. ఐసైపోయాను.

లావణ్యను దగ్గరగా లాక్కొని పెదాలందుకున్నాను. ఆమె గింజుకుని వదిలించుకుంది.

★ ★ ★

రాత్రి ఇంటికి వచ్చేటపుడు మల్లెపూలు తీసుకొచ్చాను. పిల్లలు హోంవర్క్‌లో నిమగ్నమై వున్నప్పుడు వాళ్ళు చూడకుండా చాటుగా నేనే స్వయంగా మల్లెలను లావణ్య జడలో తురిమాను. భోజనాలు కానిచ్చాక ఆమె పిల్లలను నిద్రపుచ్చే పనిలోపడింది. నేను అసహనంగా కూర్చొని వీక్లీ తిరగేస్తున్నాను. పిల్లలిద్దరూ నిద్రపోయాక వాళ్ళకు దుప్పటి కప్పి హాల్లోకి వచ్చింది. బెడ్‌రూమ్ తలుపు దగ్గరగా వేసొచ్చి హాల్లో దుప్పటి పరిచి పిల్లోలు వేసింది.

అప్పటి వరకూ ఆత్రంగా ఎదురుచూస్తున్న నేనొచ్చి ఆమెను కౌగిలిలో బంధించాను. ఆమె నా మెడచుట్టూ చేతులు పెనవేసింది. ఆమె లేత అధరాల మీద ముద్దుల సంతకాలు చేయనారంభించాను.

ఇంతలో ఏదో గుర్తొచ్చినదానిలా నా నుంచి విడిపించుకుని చేతిగాజులనూ, కాలి మువ్వలున్న పట్టీలను తీసి పక్కన పెట్టింది.

నేనామె చర్యకు ఆశ్చర్యపోయి ఆమెను సమీపించి నడుంచుట్టూ చేయివేస్తూ- ''ఇప్పుడు నువ్వు తీయాల్సింది గాజులూ, పట్టీలు కాదు'' నవ్వుతూ అన్నాను.

''వద్దు! శబ్దానికి పిల్లలు లేచినా లేస్తారు''

''నా ముద్దుల అర్ధాంగి! ఆ సవ్వడంటే నాకెంతో ఇష్టం. అసలు మగాడికి భార్య చేతిగాజుల చప్పుడు మరింత కిక్‌నిస్తాయి తెలుసా?''

''పిల్లలు గనుక మేలుకుంటే కిక్ మాట దేవుడెరుగు శ్రీవారికి అసలు థ్రిల్లే లేకుండా పోవచ్చు''

అప్పటికే నేను నా చేతులకు పని కల్పించి వున్నాను. ఇంతలో హఠాత్తుగా లోపలినుంచి పాప ఏడుపు వినిపించింది.

అంతే ఒక్క ఉదుటున నన్ను తోసేసి పాప వద్దకు పరిగెత్తింది



లావణ్య. నీరుగారిపోయాను నేను.

''ఏమ్మా! భయపడ్డావా? లేదులే బజ్జో'' అంటూ పాపను గుండెలకు హత్తుకుని సముదాయిస్తోంది లావణ్య.

''నువ్వు ఎక్కడకు వెళ్ళావు మమ్మీ?'' అంటూ లావణ్య మీద ఓ కాలూ చేయీ వేసి కళ్ళు మూసుకుంది పాప.

'సారీ!' అన్నట్టు నావైపు చూసిందామె.

★ ★ ★

ఆరోజు హాలిడే కావడంతో ఇంట్లోనే వుండి బోరనిపిస్తుంటే ''అలా బయటకు వెళ్దామా? పార్కుకు కానీ సినిమాకు కానీ'' డాబామీద ఆరిన వడియాలను తీస్తున్న లావణ్యను అడిగాను.

ఆమె ఒక్క క్షణం నావైపు చూసి మళ్ళీ తన పనిని కంటిన్యూ చేస్తూ- ''నాకెక్కడ కుదురుతుంది? మగమహారాజుల్లా మాకు రోజుకు ఎనిమిది గంటలు కాదు ఇరవై నాలుగ్గంటలూ డ్యూటీయేగా. పైగా పిల్లలకు ఎగ్జామ్స్ వస్తున్నాయి. సాయంత్రం వాళ్ళను కూర్చోబెట్టి చదివించాలి'' చెప్పింది.

ఏదో పోగొట్టుకుంటున్నానన్న ఫీలింగ్‌తో వైరాగ్యం అలుముకుంది. సరే ఏం చేద్దాం? ఇంట్లో వుంటే పిచ్చిపట్టేటట్లుంది, రెడీ అయి శేఖర్ వాళ్ళ ఇంటికెళ్ళాను. నేను వాళ్ళ ఇంటి కాంపౌండ్‌లో అడుగు పెడుతున్నాను ఇంతలో వాడే బైక్ తీసుకొని ఎదురొచ్చాడు.

''హాయ్ శ్రీధర్!'' విష్ చేసేడువాడు.

''ఏమిట్రా! ఎక్కడికో బయలుదేరినట్టున్నావు'' అడిగాను.

''సినిమాకి'' చెప్పాడు.

''నేనూ సినిమాకెళ్దామనే నీకోసం వచ్చాను

## ఇష్టమైన డ్రెస్సు

**ఒక్కొక్కళ్లకి ఒక్కో తరహా డ్రెస్సన్నా, కలరన్నా ఇష్టం వుంటుంది కదా. అలాగే పొడుగు కాళ్ల సుందరి శిల్పాశెట్టికి బ్లూజీన్స్, లైట్ టీషర్ట్ అంటే భలే ఇష్టంట. ఆ డ్రెస్ వేసుకుని తిరగడమంటే నాకెంతో సరదా అంటుంది శిల్పా. ఆ జీన్స్-టీషర్ట్‌లో తన అందం మరింత ఇనుమడిస్తుందని తనకి తనే చెప్పేసుకుంటుంది. అయితే ఈ డ్రెస్సుని ధరించడం మాత్రం తన ఇంట్లో వాళ్లకి ముఖ్యంగా ఆమె తండ్రికి బొత్తిగా ఇష్టం వుండదని వాపోతోంది. ప్చ్!**

పద'' అంటూ బైక్ ఎక్కబోయాను. ఇంతలో గేటుకు తాళం వేసి శేఖర్ భార్య కూడా వస్తూ కనిపించింది. శేఖర్ నావైపు ఇబ్బందిగా చూశాడు.

''చెల్లెమ్మ కూడా వస్తోందా సారీ! అయితే ఇద్దరూ వెళ్లండి'' అంటూ నేను పక్కకు తప్పుకున్నాను.

''అలాంటోడివి కొంచెం ముందన్నా ఫోన్ చేసి వుంటే నేనెలాగో మేనేజ్ చేసి వుండేవాడ్ని కదా''.

''నేను తమాషాకి అన్నాను. అయినా సినిమాలు నేను చూడనన్న సంగతి నీకు తెలుసుగా. పూర్కే నీతో మాట్లాడదామని వచ్చానంతే. ఫరవాలేదు మీరు వెళ్లండి'' నవ్వుతూ చెప్పాను.

★ ★ ★

''పిల్లలిద్దరినీ హాస్టల్‌లో చేర్పించేయాలనుకుంటున్నాను. మా కొలీగ్ శేఖర్ లేడూ వాడి పిల్లలున్న హాస్టల్‌లో చాలా చక్కగా చదివిస్తున్నారట. అన్ని వసతులూ వున్నాయి. పైగా ఫీజు కూడా తక్కువేనట'' రాత్రి నిద్రపోయే ముందు లావణ్యతో అన్నాన్నేను. ఆ మాటతో ఠక్కున లేచి కూర్చొని ''మీకేమన్నా పిచ్చిపట్టిందా? అంత అవసరం ఏమొచ్చింది?'' కోపంగా అడిగింది.

''అవసరమని కాదు చేర్పించాలనిపించింది చేర్పిస్తున్నానంతే. ఇందులో తప్పేముంది?''

''తప్పని కాదు రీజన్ వుండాలి. శేఖర్ అన్నయ్యగారి పిల్లలు మన పిల్లలకంటే పెద్దవాళ్ళు. ఇంట్లో వుంటే టీవీలు చూస్తూ సరిగ్గా చదవడం లేదని హాస్టల్‌లో చేర్పించారట. మన పిల్లలు చిన్నవాళ్లైనా చక్కగానే చదువుకుంటున్నారు. వాళ్ళను తీసుకెళ్ళి హాస్టల్‌లో చేర్పిస్తామంటున్నారే మీకు మనసెలా వొప్పింది?''

''మన పిల్లలకంటే చిన్నపిల్లలు హాస్టల్లో వున్నారట తెలుసా? పైగా మనకంటే కూడా హాస్టల్ వాళ్ళు పిల్లలను ఇంకా జాగ్రత్తగా చూసుకుంటున్నారుట''

''మీరు ఎన్నైనా చెప్పండి నానుంచి పిల్లలను దూరం చేసేందుకు నేనొప్పుకోను''

''వాళ్ళు నీకే కాదు నాకూ పిల్లలే. వాళ్ళ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకునే నేనీ నిర్ణయం తీసుకున్నాను''

''పిల్లలమీద వుండాల్సింది అధికారం కాదు, మమకారం. నా మాట విని మీ నిర్ణయాన్ని మార్చుకోండి'' బ్రతిమాలుతున్నట్టు చెప్పింది.

''నేను చేస్తున్నది తప్పు కాదని నాకు తెలుసు. అలాంటప్పుడు నా నిర్ణయాన్ని మార్చుకోవడం కానీ, సమీక్షించుకోవడం కానీ చేయాల్సిన అవసరం నాకు లేదు. బాగా ఆలోచించు, నేనెందుకీ నిర్ణయం తీసుకున్నానో నీకు బోధపడుతుంది''

★ ★ ★

ఆరోజు ఆదివారం కావడంతో క్లబ్బుకి అనుబంధంగా వున్న లైబ్రరీకి వెళ్ళి మధ్యాహ్నం ఇంటికొచ్చి భోంచేసి నిద్రపోయాను. సాయంత్రం ఐదు కావస్తున్నప్పుడు నన్ను నిద్రలేపి కాఫీ ఇచ్చింది లావణ్య.

ఎందుకో ఇవాళామె ప్రత్యేకంగా అనిపించింది నాకు. గోల్డ్‌కలర్ బోర్డర్ వున్న క్రీం కలర్ శారీ కట్టుకుంది. బొట్టుకు బదులు సన్న తిలకం దిద్దుకుంది. మెడలో సన్నటి రాళ్ళున్న లాకెట్టు ధరించింది. చెవులకు జూకాలూ, కాళ్ళకు పట్టీలూ, చేతినిండా గాజులు. ఆమెవైపు వింతగా చూస్తూ ''పిల్లలేరి?'' అని అడిగాను.

''అమ్మొచ్చి తీసుకెళ్లింది. అమ్మానాన్న ఒంటరిగా వుంటున్నారుగా ఆదివారమన్నా పిల్లలు మాతో వుండనీవే, సోమవారం ఉదయాన్నే తీసుకొచ్చేస్తాను అంటే పంపించాను. మీరు లేచి త్వరగా రెడీ అవ్వండి సినిమాకెళ్దాం'' ఉత్సాహంగా చెప్పింది.

ఇది కలో వైష్ణవ మాయో అర్థం కాలేదు నాకు. ఆమె చెప్పినట్టే రెడీ అయ్యాను. ఇద్దరం కలిసి సినిమాకెళ్ళాము. హాలువద్ద నా చేత మల్లెలు కొనిపించి తలలో తురుముకుంది. వచ్చేటప్పుడు రెస్టారెంటులో డిన్నర్ తీసుకుందామంది. నేను ఆనందంగా సరేనన్నాను. ఆ రెస్టారెంటుకి మేము పెళ్లి జరిగిన కొత్తలో చాలాసార్లు వెళ్ళేవాళ్ళం. ఆ రోజులను గుర్తు చేసి ఎన్నో తియ్యటి కబుర్లు చెప్పింది.

ఇంటికొచ్చాక వేరైన మంచాలను దగ్గరచేసి దుప్పటి పరిచింది. కనీసం ట్యూబ్‌లైట్ కూడా ఆర్పకుండానే నన్ను మీదకు లాక్కుంది. ఫ్యానుగాలికి ఆమె ముఖం మీద పడుతున్న ముంగురులను సవరిస్తూ ''ఏమిటీ? ఇవాళ దేవిగారు కొత్తగా ప్రవర్తిస్తున్నారు? అసలు నువ్వు నువ్వేనా?'' అడిగాను.

''నా ముద్దుల మొగుడుగారూ! దేవుడు పగలు అందరికోసమూ, రాత్రి కేవలం భార్యాభర్తల కోసం చేశాడు. ఇంత అందమైన ఈ రాత్రిని మాటలతో వృధా చేయొద్దు''

ఆ మాటల్తో ఇక చెలరేగడం నా వంతయింది. ఆమె గోటితో నా వీపుపై తియ్యటి గాయాలు చేస్తే నేను పంటితో ప్రతీకారం తీర్చుకున్నాను. నా ప్రతి చర్యకూ ఆమె పరవశిస్తూ సహకరిస్తుంటే మన్మథ సామ్రాజ్యంలోకి ప్రవేశించాను నేను.

ఓ గంట తర్వాత ఆమె లేచి నైటీ తొడుక్కుని చెల్లా చెదురుగా పడివున్న బట్టలను ఒక పక్కగా పెట్టి, వచ్చి నా వొడిలో తలపెట్టుకుని పడుకుంది.

నేనామె కురులు సవరిస్తూ ''హఠాత్తుగా ఇలా మారిపోయావు. ఈ మార్పుకి కారణం ఏమిటో తెలుసుకోవచ్చా?'' అడిగాను.

''అది చెప్పేముందు మీరు నాకో మాట ఇవ్వాలి'' అంటూ చేయి చాపింది. నేనామె చేతిలో చేయివేస్తూ ''ఏమిటా మాట?'' అడిగాను.

''పిల్లలను హాస్టల్‌లో చేర్పించాలన్న మీ నిర్ణయం మార్చుకోవాలి'' నావైపు ఆశగా చూస్తూ చెప్పింది.

''నువ్వు ఎప్పుడూ ఇలాగే వుంటానంటే తప్పకుండా నా నిర్ణయం మార్చుకుంటాను. ఇప్పుడైనా చెప్పు నీలో మార్పు ఎలా వచ్చిందో?'' ఆమె నుదుటిమీద ముద్దుపెట్టుకుంటూ అడిగాను.

''పిల్లలను ఎందుకు హాస్టల్‌లో చేర్పించాలనుకుంటున్నారో ఆలోచించమని మీరు చెప్పాక నేను దాని గురించి బాగా ఆలోచించాను. అందుకు కారణం నేనేననిపించింది. ఎందుకంటే నేనిప్పుడు ఒక తల్లిగా పరితపిస్తున్నానే తప్ప ఒక భార్యగా ఆలోచించడం లేదనిపించింది. అందుకే అమ్మను పిలిపించి విషయం వివరించాను''

''అయ్యో! అంటే ఆమె దృష్టిలో నన్నో రాక్షసుడ్ని చేసేశావన్నమాట'' నొచ్చుకుంటూ అన్నాను నేను.

''అదేం కాదు! అమ్మ కూడా మిమ్మల్నే సపోర్ట్ చేసింది. పెళ్లై ఎన్నేళ్లు అయినా భార్యాభర్తల మధ్య సంబంధం ఎప్పుడూ నూతనంగా, ఉత్సాహంగానే వుండాలని నాకు హితబోధ చేసింది. మనకు ఏకాంతం కల్పించడం కోసమే ప్రతి ఆదివారం పిల్లలను తనతో తీసుకెళతానని చెప్పింది''

''అంటే ప్రతి ఆదివారం మనకు ఆనందవారమేనన్నమాట'' ఆమె పెదాల మీద చిరు ముద్దిచ్చి చెప్పాను నేను.

''అంతేగా మరి! లేకుంటే శ్రీవారికి నేను చేదైపోనూ'' అంటూ నవ్వేసింది.

నేనామె తలమీద చిన్నగా తట్టి ''పిచ్చి మొద్దూ నీలో ఈ మార్పు ఆశించే నేను హాస్టల్ డ్రామా ఆడాను కానీ నిజానికి మన పిల్లలను వదిలి నేను మాత్రం వుండగలనా చెప్పు?'' అంటుంటే

''యూ నాటీ!'' అంటూ పిడికిళ్ళతో నా గుండెల మీద సున్నితంగా బాదింది నా స్వీట్ వైఫ్!

☆

